

దీక్షా దివస్ పోస్టర్‌ను తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెన్ శ్రీనివాస్ తదితరులు

దీక్షా దివస్ పోస్టర్ ఆవిష్కరణ

ముషీరాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ పోస్టర్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29న ముషీరాబాద్ నియోజకవర్గంలో దీక్షా దివస్‌ను పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వివేక్, ముప్పిడి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ యాకర అమృత తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి : అమృత

నల్లకుంట, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): నల్లకుంట డివిజన్ సత్యానగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ యాకర అమృత పేర్కొన్నారు. సత్యానగర్‌బస్తీకి చెందిన మెయిన్‌రోడ్‌లోని ఖాళీ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం, పాడైపోయిన బోరింగ్‌లు, కమ్యూనిటీ హాల్‌లో విరిగిపోయిన కిటికీలు తదితర పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ ఏఈ పృథ్వీకి ఆమె సూచించారు. ముఖ్యంగా వెలగని వీధి దీపాలు, డ్రైనేజీ లీకేజీ సమస్యలపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు వెంటనే స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. శుక్రవారం డివిజన్‌లోని సత్యానగర్‌లో కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఏఈతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. సత్యానగర్‌బస్తీ ఖాళీ స్థలం, బస్తీలోని కమ్యూనిటీ హాల్‌లో పేరుకుపోయిన కిటికీలు, పలుచోట్ల పాడైపోయిన బోరింగ్‌లు, వెలగని వీధి దీపాలను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె అధికారులకు ఫోన్‌లో మాట్లాడి సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఎన్.ఇ.మహేందర్, నాయకులు మేకల జగదీష్, అసోసియేషన్ ప్రతినిధులు జి.రాజేశ్వర్‌రావు, కె.క్రాంతికుమార్, డి.శశిధర్, రవిరాజ్, సి.రఘు, నవీన్, లడ్డూ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి : ఉమాదేవి

బర్కత్‌పుర, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : కాచిగూడ డివిజన్ వీరన్నగుట్టలో తాగునీటి ఎద్దడిని తక్షణమే నివారించాలని కార్పొరేటర్ కన్నె ఉమాదేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ సూర్యతో కలిసి వీరన్నగుట్టలో పాదయాత్ర చేసి ప్రజలెదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తాగునీటి సరఫరాలో లోప్రెషర్‌తో బిందెడు నీరు కోసం నానా అవస్థలు పడుతున్నామన్నారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్ వెంటనే తాగునీటి పైప్‌లైన్లను తనిఖీచేసి లోప్రెషర్‌ను తగ్గించాలని పూర్తి స్థాయిలో నీటి సరఫరా జరిగేట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు ఎస్.ఎస్.రామ్, బాబు, వాసు, భీమ్‌రాజ్, సంతోష్ పాల్గొన్నారు.



వీరన్నగుట్టలో పాదయాత్ర నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఉమాదేవి, అధికారులు

డివిజన్ అభివృద్ధికి కృషి : లావణ్య

గోల్నాక, నవంబర్ 28(ఆంధ్రజ్యోతి): గోల్నాక డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషిచేశానని కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని శంకర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటించి ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ సమస్యను స్వయంగా పరిశీలించి అధికారుల తీరుపై అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ రోహిత్, బీఆర్ఎస్ నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్, శివరామకృష్ణ పాల్గొన్నారు.



డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ లావణ్య

బహుముఖ ప్రజ్ఞాశాలి తెన్నేటి సుధాదేవి

నల్లకుంట, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతిచెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు నివాసానికి శుక్రవారం హైకోర్టు మాజీ న్యాయమూర్తి జి.రాధారాణి, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మలు వచ్చి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ సినీ దర్శకులు, రచయితలు, సంగీత విద్వాంసులు రేలంగి నరసింహారావు, తరంగిణి, జీ.పీ.ప్రసాద్, పాలగుమ్మి రాజగోపాల్, పొత్తూరి సుబ్బారావు, పొద్దూరి వెంకటదాస్, జి.రాంజీ, జలంధర చంద్రమోహన్, కళాకృష్ణ, వెంకట్రావు, కాకినాడ కృష్ణవేణి, చింతలపాటి మూర్తి, కిషోర్‌కుమార్, మంజుల, రామ, సీత తదితరులు ఆమె నివాసానికి వచ్చి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సామెతలతోపాటు నాటికలు రాసిన బహుముఖ ప్రజ్ఞాశాలి తెన్నేటి సుధాదేవి అని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు భర్త వంశీ రామరాజు, కుమారులు వంశీధర్, వంశీకృష్ణను వారు పరామర్శించారు.



డాక్టర్ సుధాదేవి రామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జస్టిస్ రాధారాణి, దైవజ్ఞశర్మ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు అక్లక్ హుస్సేన్

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

ముషీరాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకొని పేదలకు అండగా నిలవాలని బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ సీనియర్ నాయకుడు అక్లక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం నవజీవన బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు అక్లక్ హుస్సేన్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నివసించే ప్రాంతాల్లో వారి అవసరాలను గుర్తించి సామాజిక బాధ్యతతో తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ ఇన్‌చార్జి దీన్‌దయాల్‌రెడ్డి, పార్టీ నాయకులు మున్వర్‌చాంద్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, దూసరి లావణ్య తదితరులు



పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్.వినయ్‌కుమార్ తదితరులు



అలీకేఫ్ చౌరస్తాలో నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యాశ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, శ్రీరాములు ముదిరాజ్, భూపతి లక్ష్మణ్

జ్యోతిబాపూలేకు ఘన నివాళి

కవాడిగూడ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జ్యోతిబాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పూలే వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి ఆనంద్‌గౌడ్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి పూలే అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సదానంద్ ముదిరాజ్, జమాల్‌పురి నందుతో పాటు ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అరుంధతినగర్ బస్తీలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు మెతుకు ఉమేష్, నవీన్‌కుమార్



హైదర్‌గూడ చౌరస్తాలోని జ్యోతిబాపూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు నివాళులర్పిస్తున్న తెలంగాణ బీసీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు కే.పీ.మురళీకృష్ణ తదితరులు

అరుంధతీనగర్ బస్తీలో..

చిక్కడపల్లి : పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం బీజేపీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అరుంధతీనగర్ బస్తీలోని పూలే విగ్రహానికి బీజేపీ ఓబీసీ మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడు మెతుకు ఉమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బస్తీ సంక్షేమసంఘం అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్ పూలే విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నసాయిచంద్, ఆనంద్‌రావు, సాయి, సంధ్యారాని, సంయుక్తరాణి, పూర్ణ పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జన ద్వారానే రాజ్యాధికార సాధన

రాంనగర్ : జ్ఞాన సముపార్జన ద్వారానే రాజ్యాధికార సాధన సాధ్యమవుతుందని జ్యోతిబాపూలే సిద్ధాంతీకరించారని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమం భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొన్నం రాజయ్య, ఎన్.వేణుగోపాల్, కందుకూరి కవిత, రజిత, ఇందిరా, ఓయూ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు దాసోజు నాగభూషణంచారి, నరేష్‌గౌడ్, మైలారం రాజు, వెంకటస్వామిగౌడ్, నవీన్‌రెడ్డి

డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునికీకరణకు చర్యలు : కిషన్‌రెడ్డి

కవాడిగూడ, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జనాభాకు అనుగుణంగా తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునికీకరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు అయినప్పుడే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కవాడిగూడ డివిజన్‌లోని కొత్తబజార్ నుంచి ముగ్గుబస్తీ, సాయిటవర్స్ వరకు నిర్మించ తలపెట్టిన రూ.63.50లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కవాడిగూడ కొత్త బజార్ నుంచి ముగ్గుబస్తీ, సాయిటవర్స్ వరకు స్థానిక ప్రజలు అనేక సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యలతో బాధపడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించేందుకు నిధులు కేటాయించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. జనాభాకు అనుగుణంగా తాగునీటి పైప్‌లైన్ ఆధునికీకరణతో పాటు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎంపీ ఎం అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కవాడిగూడలో మెయిన్‌రోడ్ నుంచి ముగ్గుబస్తీ వరకు కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ నూతన పైప్‌లైన్ నిర్మాణంతో సమస్య పరిష్కారం కానుందని అన్నారు. కొన్ని రోజులుగా కవాడిగూడ మెయిన్ రోడ్ నుంచి ముగ్గుబస్తీ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఈ నూతన డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణంతో పరిష్కారం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, రాష్ట్ర నాయకులు జి వెంకటేష్, పరిమళ్‌కుమార్, పీఎన్‌చారి, నగర నాయకులు ఎంసీ మహేంద్ బాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కేశవరాజు, బొల్ల రమేష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాంయాదవ్, నగరనాయకులు రాజేష్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రవియాదవ్, రాజు, శ్రీహరి, మాధవి, కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షుడు విడి కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ కె ఆర్‌కె ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు పోతరాజు భాస్కర్, వాటర్‌వర్క్స్ నారాయణగూడ జనరల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, కవాడిగూడ ఇన్‌చార్జి సెక్షన్ మేనేజర్ శ్రీధర్, తహసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, ఏఎస్ఓ కృష్ణవేణి, డీటీ సదానంద్, మునిసిపల్ ఏఈ వినోద్, వర్క్స్‌ఇన్‌స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు.



డ్రైనేజీ పైప్‌లైన్‌కు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే గోపాల్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్ రచనశ్రీ



జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వైస్ ప్రెసిడెంట్ దుర్గయ్యగౌడ్, బైరు శేఖర్, బడేసాబ్, ఎలకట్టే విజయ్‌కుమార్‌గౌడ్, నాగభూషణం, హర్షవర్ధన్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే పూలేకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి



సత్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఎన్.ఈ.మహేందర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేష్ మహేందర్‌కు శాలువాకప్పి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు రాజేశ్వర్‌రావు, కె.క్రాంతికుమార్, డి.శశిధర్, తాలుకా రవిరాజ్, సి.రఘు పాల్గొన్నారు. - నల్లకుంట, ఆంధ్రజ్యోతి



నల్లకుంట డివిజన్ నర్సింహబస్తీలోని నల్ల పోచమ్మ ఆలయంలో శుక్రవారం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో పార్టీ ఖైరతాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన మోతే రోహిత్ ముదిరాజ్ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయినాథ్, కె.శ్రీకాంత్, కల్యాణ్, ఠాగూర్ హరి తిలక్‌సింగ్, సంజయ్, ప్రశాంత్‌యాదవ్, శివ, అనిల్, కృష్ణ, జగదీష్, ఈశ్వర్, జీవన్, కె.సాయిరాం, ఇ.ప్రవీణ్ పాల్గొన్నారు. - నల్లకుంట, ఆంధ్రజ్యోతి



వందేమాతర కార్యక్రమంలో గౌతమ్‌రావు

స్వరాజ్య సాధనలో బ్రహ్మాస్త్రంగా వందేమాతర గేయం : గౌతమ్

రాంనగర్ : స్వరాజ్య సాధనలో బ్రహ్మాస్త్రంగా వందేమాతర గేయం నిలిచిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ నారాయణ స్కూల్‌లో వందేమాతర గేయం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన వందేమాతర గేయం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.శివకుమార్, డి.దీపక్, బీజేపీ నాయకులు నాగరాజుచారి, ఏడెల్లి అజయ్‌కుమార్, కె.రమేష్‌యాదవ్, పి.గోవర్ధన్‌రెడ్డి, ధనుంజయ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి : ఆజామాబాద్ డివిజన్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీ ఏడీఈలు జి. నాగేశ్వరరావు, డి.వినోద్‌కుమార్ తెలిపారు. కూచిపూడి 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, సాయిబాబా టెంపుల్, సీఈ కాలనీ పరిధిలో ఉదయం 10నుంచి 2గంటల వరకు, బ్రాహ్మణ హాస్టల్, దయారామార్కెట్ పరిధిలో ఉదయం 11గంటల నుంచి 12వరకు, గోల్కొండక్రాస్‌రోడ్ పరిధిలో మధ్యాహ్నం 12నుంచి 1గంటల వరకు, సంజీవయ్యనగర్ పరిధిలో 2.30నుంచి 3గంటల వరకు, ప్లేగ్రౌండ్ పరిధిలో 3నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముషీరాబాద్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు విసుగు చెందిన ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ కేటీఆర్‌ను కలిసి ముషీరాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. త్వరలో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కష్టపడే వారికే పదవులు, టికెట్లు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, అభినందన్‌యాదవ్, నాయకులు సాయి యాదవ్, ఉప్పి తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌ను కలిసిన ఎడ్ల హరిబాబుయాదవ్ తదితరులు

మధురంగా ఎస్‌పీ బాలు మధురస్వరాలు



జొన్నలగడ్డ సాయికుమార్‌ను సన్మానిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): స్వరలహరి(యుఎస్ఎ), ఆనందభైరవి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి త్యాగరాయగానసభలో నిర్వహించిన డా.ఎస్పీ బాలు మధురస్వరాలు కార్యక్రమం మధురంగా సాగింది. శ్రీరామ్, దూర్వాసుల, శారదాసాయిలు ఈ సందర్భంగా ఆలపించిన గీతాలు శ్రోతలను అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో డిజెటిల్లు సినిమా హీరో సిద్ధు తండ్రి జొన్నలగడ్డ సాయికుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వడ్లకొండ వెంకట్రావు, మేడిది వెంకటేశ్వరరావు, రేవంత్‌శర్మ, మురళి, హిమబిందు, మహేష్, రజని, లక్ష్మణ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి పద్మావెంకట్‌రెడ్డి దంపతులు, అయ్యప్ప స్వాములు - రాంనగర్, ఆంధ్రజ్యోతి

రైల్వే టీటీ అసభ్యంగా ప్రవర్తించాడని ప్రయాణికురాలు ఫిర్యాదు

బర్కత్‌పుర, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : రైల్వే టీటీ అసభ్యంగా ప్రవర్తించాడని ఓ ప్రయాణికురాలు కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని పాత బస్తీకి చెందిన సఫామెహ్రీన్(21) ఈనెల 23న కాచిగూడకు రావడానికి నిజామాబాద్‌లో అకోలా ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. జనరల్ టికెట్ తీసుకుని రిజర్వేషన్ బోగీలో ఎక్కడంతో రైల్వే టీటీ విజయసింగ్ గడేకర్ రిజర్వేషన్ బోగీలో ఎందుకు ఎక్కారు. చాలాన్ కట్టాలని వేధించడమే కాక సెల్‌ఫోన్‌లో వీడియో తీస్తుండగా చెయ్యి పట్టుకోవడమే కాకుండా అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

రైలులో వ్యాపారవేత్త గుండెపోటుతో మృతి

రాజస్థాన్ రాజధాని జైపూర్‌కు చెందిన వ్యాపారవేత్త రైలు బోగీలో గుండెపోటుతో మృతిచెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. అనూప్‌కుమార్ జైన్(54) వ్యాపార పనిపై నగరానికి వచ్చాడు. తిరిగి శుక్రవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎస్-3 బోగీలో ఎక్కాడు. రైలు కదలగానే గుండెపోటు రావడంతో సీటుపై కుప్పకూలిపోయాడు. తోటి ప్రయాణికులు చెయిన్ లాగి రైలు ఆపి 108కు సమాచారం అందించారు. అప్పటికే ఆయన మృతిచెందాడు. పోస్టుమార్టం నిర్వహించి నగరంలో ఉంటున్న సోదరుడికి మృతదేహాన్ని అప్పగించామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

చిక్కడపల్లి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) కార్యవర్గం రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగిసి 18నెలలు కావొస్తున్నా ఇప్పటికీ పొడిగింపు స్టిక్కర్లతోనే సమాచారశాఖ కాలం గడుపుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ అక్రిడిటేషన్ పాలసీని ప్రకటించకపోవడం జర్నలిస్టులపై ప్రభుత్వానికి ఉన్న వైఖరికి నిదర్శనమని హెచ్‌యూజే కార్యవర్గం పేర్కొంది. శుక్రవారం త్యాగరాయగానసభలో హెచ్‌యూజే అధ్యక్షుడు బి. అరుణ్‌కుమార్ అధ్యక్షతన సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. వృత్తిపరంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు ఇతర సమస్యలపై నాయకులు కూలంకషంగా చర్చించారు. ఇటీవల కాలంలో మృతిచెందిన జర్నలిస్టులకు సంతాపసూచకంగా సమావేశం ప్రారంభంలో కార్యవర్గం రెండు నిముషాలు మౌనం పాటించింది. ముఖ్యఅతిథిగా టీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, గుడిగ రఘు, జగదీశ్వర్, అరుణ్‌కుమార్, గంద్ర నవీన్, రాజశేఖర్, సలీమా, రాధిక, నిరంజన్, మధుకర్, రమేష్, బాబు, నిస్సార్, లలిత, విజయ, ప్రశాంత్, రేణయ్య, లక్ష్మణ్‌రావు, రాజేష్, మాధవరెడ్డి, కాలేబ్, సర్వేష్, సతీష్, శ్రీధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంచందర్